నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 03 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# దివంగత నేతకు ఘన నివాళులు

## తండ్రి సమాధికి నివాళులర్పించిన వైఎస్ జగన్



వేంపల్లె, మేజర్‌న్యూస్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్ కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘన నివాళులర్పించారు. మహానేత 15వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేరుకుని ఆయన సమాధి వద్ద పూల మాలతో నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక పార్థనలు చేశారు. అలాగే అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పగుచ్ఛాలు ఉంచి నమస్కరించుకున్నారు. మాజీ సిఎంతో పాటు తల్లి విజయమ్మ, సతిమణి వైఎస్ భారతి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ ఘాట్ వద్దకు వచ్చిన వైకాపా నేతలు, నాయకులు, కార్యకర్తలను అప్యాయంగా పలకరించారు.

# మానవ మృగం







5వ తరగతి విద్యార్థినిపై ప్రిన్సిపల్ భర్త బాలసుబ్బయ్య లైంగిక వేధింపులు - వేధింపులకు పాల్పడ్డ బాలసుబ్బయ్యను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ విద్యార్థినీల నినాదాలు - హాస్టల్లో సక్రమంగా భోజనం అందలేదు

బిక్కుబిక్కుమంటూ భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థినీలు - లక్కిరెడ్డిపల్లి మండలం అంబేద్కర్ బాలయోగి గురుకుల పాఠశాలలో అమానుష ఘటన

బాధిత విద్యార్థినిని పరామర్శించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి - గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

4లో

# శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన చమర్తి



అన్నమయ్య జిల్లాబ్యూరో, మేజర్‌న్యూస్ : రాజంపేట నియోజకవర్గం,ఒంటిమిట్ట మండలం నందు పర్యటిస్తూ ముందుగా కుడమాలూరు ఒంటిమిట్ట మండల రైతులకు అతి ముఖ్యమైన సమస్య అయినటువంటి చెరువుకు నీరు అందించే ప్రక్రియను గత 20 రోజులుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లా యంత్రాంగంతో మాట్లాడి దగ్గరుండి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సోమవారం నాడు సోమశిల ఎత్తిపోతల పథకాన్ని దగ్గరుండి ఆయన పరిశీలించారు.తక్షణమే త్వరితగతిన పనులు చేపట్టి రైతులకు నీటిని అందించాలని ఆయన అధికారులకు సూచించారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారుల వైఖరి పై తక్షణమే జిల్లా ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రానున్న 24 గంటల్లో పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడడంతో చాలా బాద్ సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ అధికారులతో మాట్లాడి సబ్ స్టేషన్ లో ఉన్న సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. 48 గంటల్లో రైతు లందరికీ నీరు చెరువుకి అందించే బాధ్యత తాను స్వయంగా తీసుకుంటానని అక్క డికి వచ్చిన రైతులకు చమర్తి జగన్ మోహన్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు,కల్లుగీత కార్మిక మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ఒంటిమిట్ట శివారెడ్డి,యువ నాయకులు హరినాథ్ రెడ్డి, లక్ష్మీరెడ్డి,చౌడయ్య,బోడిచర్ల శ్రీనివాసులు,మోదుగుల నరసింహులు శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన, టిడిపి ,బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం భారీ శుభాకాంక్షలు ఫ్లెక్సీ ను ఏర్పాటు చేశారు. బాణా సంచాలు సంచాలు ఏర్పాటు బాణాసంచాలు పేల్చారు. 10 కేజీల తో ఏర్పాటుచేసిన కేకును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల

2లో

# వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని లీలావతి వృద్ధాశ్రమంలో సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పులివెందుల జనసేన నాయకుడు ఆలూరు ముని జగదీష్ బాబు ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం, కేక్ ను కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగాల మండలం జనసేన పార్టీ నాయకులు వేలూరు మహేశ్వర్ రెడ్డి, కులయప్ప,మహేష్, తదితరులు ఉన్నారు.

# రక్తదానం తోనే ప్రాణదానం

## మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా వైయస్ఆర్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం నందు వైయస్ఆర్ అభిమానులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 200 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన రక్త దాతలను మునిసిపల్ ఇన్ ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్,పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డి, కౌన్సిలర్ కిషోర్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో లింగాల మండలం నాయకులు మల్లికార్జున రెడ్డి, విద్యానందన్ రెడ్డి, జగన్, భాస్కర్, తొండూరు మండలం నాయకులు రవీంద్ర రెడ్డి, దశరథ రెడ్డి, రజని, సింహాద్రిపురం మండలం నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చక్రాయపేట మండలం ఎంపీపీ బాలకృష్ణ రెడ్డి, వేముల మండలం కన్వీనర్ సాంబశివా రెడ్డి, వేంపల్లి మండలం చంద్ర ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కేంద్రాలు ప్రారంభోత్సవం




యర్రగుంట్ల మేజర్‌న్యూస్:నగర పంచాయితీ పరిధిలోని బీసీ హాస్టల్ వీధిలో గల శాంతికాలనీలో వయోజన విద్యా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీపుల్స్ కమిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు చలమయ్య మాట్లాడుతూ పీపుల్స్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో చెన్నైలోని లెటర్స్ ఇండియా ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో ఈ వయోజన విద్యా కేంద్రాలను, పది నెలలపాటు విద్య కేంద్రంలో జరుగుతుందని, మండలంలోని 15 గ్రామాలలో వయోజన విద్యా కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, వయోజ నులందరూ ఉపయోగించుకోవాలని, అక్షరాసులుగా మార్పు చెందాలని వారు అన్నారు. ఈ ప్రారంభోత్సవాన్ని ప్రముఖ పాస్టర్ నిరీక్షణ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 15 మంది ఉపాధ్యాయులకు ప్రయోజన విద్య పాఠ్యపుస్తకాలు మరియు బ్లాక్ బోర్డులు, పలకలు పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు చలమయ్య తెలిపారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారం కోసం బద్వేల్ సబ్ డివిజన్ నందు ప్రత్యేక విద్యుత్ అదాలత్

గోపవరం మేజర్‌న్యూస్ 04-09-2024 వ తేది అనగా బుధవారము ఉదయం 11:30 నుండి మధ్యాహ్నము1:30 వరకు బద్వేల్ సబ్ డివిజన్ ఆఫీసు, వెంకటయ్య నగర్, మైదుకూరు- నెల్లూరు రోడ్డు, బద్వేల్ నందు నిర్వహించబడుతున్నది ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను చైర్ పర్సన్: వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి గారు, రిటైర్డ్ జడ్జి ఆర్థిక సభ్యులు: కె. రామ మోహన్ రావు సాంకేతిక సభ్యులు: శ్రీ ఎస్. ఎల్. అంజనీ కుమార్ గారు స్వతంత్ర సభ్యులు: శ్రీమతి జి. ఈశ్వరమ్మ గారు నిర్వహిస్తారు. ఈ అదాలత్ లో మైదుకూరు డివిజన్ పరిధిలో ఉన్నటువంటి మైదుకూరు, దువ్వూరు, వనిపెంట, చాపాడు, కాజీపేట, బద్వేల్, గోపవరము, అట్లూరు, బ్రహ్మంగారిమఠం, పోరుమామిళ్ల, కలసపాడు, బి కోడూరు, కాశి నాయన కులి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు పాల్గొనవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు లివారి యొక్క పరిష్కారం కాని సమస్యలు రాతపూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచిలి వారి సమస్యలను పరిష్కరించుకోవలసినదిగా కోరడమైనది. ఎస్. భరణి కృష్ణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ఏపి పీఎస్పీడీసీఎల్ మైదుకూరు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి పోల్ రెడ్డి సాంబశివరెడ్డి నాగరాజు జనసేన నాయకులు మురళి జనసేన వార్డు నెంబర్ రాజేష్ అంబిశెట్టి వెంకటసుబ్బయ్య, రవి రాయల్ కల్లూరి సద్దాం కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పూజ శివ యాదవ్ నరసింహ గౌడ్ బోలా శీను ఆవుల దస్తగిరి వినోద్ కుమార్ బిజెపి నాయకులు బుసెట్టి సుధాకర్ రమణ కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



మైదుకూరు, మేజర్‌న్యూస్ మైదుకూరు నియోజకవర్గ సమితి. మైదుకూరు పట్టణం కడప రోడ్డు నందు గల ఆకుల కాంప్లెక్స్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వైయస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి భాస్కర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు చిలంగారి పెద్ద పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు గోసెట్టి రామ్మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ షావలి, నియోజకవర్గ నాయకులు డి సుబ్బరాయుడు, రైతు సంఘం నాయకులు కె ఓబులేసు లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రంలో లక్షలాది ఎకరాలలో వేసిన పంటలను రైతులు నష్టపోయారని దీనిని ఒక జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటలు నష్టపోయిన లక్షలాదిమంది రైతులను పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, భారీ వర్షాలతో వేలాది ఎకరాల భూమి కోతకు గురి కావడం జరిగిందని ఇది రైతులకు తీవ్రమైన నష్టమని, కోతకు గురైన భూములను చదును చేసుకునేందుకు రైతులకు ప్రభుత్వం సాయం అందించాలని, పంటలు నష్టపోయిన రైతులను అదేవిధంగా భారీ వర్షాలతో ప్రజలకు సంబంధించిన నివాస గృహాలు, అదేవిధంగా గృహాలలో ఉన్న వస్తువులన్నింటిని పూర్తిగా కోల్పోవడం జరిగిందని వారిని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వాలు యంత్రాంగాలు పూర్తిస్థాయిలో నిమగ్నమై రైతులను అదేవిధంగా ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని వారు కోరారు.

# చ్ఛగొట్టేల పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

## సీఐ పురుషోత్తం రాజు



చెన్నూరు మేజర్‌న్యూస్ : కులమతాలను కించపరుస్తూ వర్గాలను రెచ్చగొట్టేల పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని సీఐ పురుషోత్తం రాజు హెచ్చరించారు.ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించేల రెచ్చగొట్టే వాఖ్యలు చేసిన,వాట్సప్ గ్రూపులలో గొడవలకు దారి తీసే విధంగా మెసేజెస్, వీడియోలు పెట్టిన గ్రూప్ అడ్మిన్ తో పాటు పోస్టు చేసిన వ్యక్తిల పై చట్ట ప్రకారం కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. సోషల్ మీడియాపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉంటారని అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామ న్నారు.కావున సామాజిక మాధ్య మాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్త తో వ్యవహరించాలని సమాజానికి ఉపయోగపడే విధంగా వాట్సాప్ గ్రూపులలో, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకోవాలని సూచించారు.అనవసర పోస్టల ద్వారా జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

# ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

## ఎస్.పి .హర్షవర్ధన్ రాజు




కడప క్రైమ్ మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదే శించారు. జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులోసోమవారం ఎస్పీ వి. హర్షవర్ధన్ ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి అయన నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. విక లాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్స్, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు . సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి బాటలు వేయండి

## - ఎస్ఎంసి చైర్ పర్సనుకి ఎమ్మెల్యే జహా సూచనలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పాఠశాల అభివృద్ధికి బాటలు వేయాలని పట్టణం లోని నీరుగట్టువారిపల్లి, మాయాబజార్ వివేకానంద మున్సిపల్ హైస్కూల్ ఎస్ఎంసి చైర్‌పర్సన్ బి.అంజలికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు. మాయా బజార్ మున్సిపల్ వివేకానంద హైస్కూల్ ఎస్ఎంసి చైర్ పర్సనుగా ఇటీవల బి.అంజలి బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో సోమవారం టిడిపి సీనియర్ నాయకులు రామిశెట్టి (కమలామ్రి కృష్ణ) ఆధ్వర్యంలో ఆమె ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రామిశెట్టికృష్ణ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్‌పర్సన్ భర్త బి.హరికృష్ణ, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రేమాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం బండపల్లి సమీపంలోనీ ప్రేమాలయం వృద్ధాశ్రమంలో సోమవారం ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ 53 జన్మదినం వేడుకలు కాపు బలిజ సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బుద్దా శరత్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు హాజరయ్యారు. అనంతరం ప్రేమాలయం లోని వృద్ధులను ఆప్యాయంగా పలకరించి అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా జనసేన నాయకులు ప్రసాద్ బాబుకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కాపు బలిజ సంక్షేమ సేన అన్న మయ్య జిల్లా కార్యదర్శి సుబ్బయ్య, తంబళ్లపల్లె జనసేన నాయకులు నాగార్జున, హరీష్ ,పరమేష్ ,రవికుమార్, టిడిపి నాయకులు మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, బండకింద మనోహర్, ముని,సాధక్, మరి కొంతమంది అభిమానులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వెలుగునిస్తున్న ఉదయ మోహన్ రెడ్డి

## - అమ్మఒడి ట్రస్ట్ వ్యవస్థాపకులు పద్మనాభం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వెలుగు సంస్థకు చిత్తూరు జిల్లా అమ్మఒడి ట్రస్ట్ నిర్వాహ కులు పద్మనాభం సోమవారం విచ్చేయగా చిన్నారులు వృద్ధులు వారి కరతాళ ధ్వనులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మనాభం మాట్లాడుతూ ఆగస్టు 29వ తేదీన వెలుగు ఫౌండర్ పద్మజ 19వ వర్ధంతికి హాజరుకావాల్సి ఉందని, కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేకపోయానని, అందుకు చింతిస్తున్నా నన్నారు. పద్మజని స్మరించుకుంటూ వెలుగు సంస్థకు రావడం ఆనందంగా ఉందన్నారు. పద్మజ స్ఫూర్తితో దివ్యాంగులు, వృద్ధులకు ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, భాగ్యలక్ష్మీ అందిస్తున్న సేవలు,వారు చేస్తున్న కృషి, ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపారని కొనియాడారు. అనంతరం చిన్నారులు, వృద్ధులకు అన్న వితరణ గావించారు. పద్మజ పాలరాతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మీ, ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి, సోషల్ వర్కర్ ఎం.గీత, వార్డెన్ స్వీటీ, సిబ్బంది అమ్మఒడి ట్రస్ట్ పద్మనాభంని, వారి సిబ్బందిని మొమెంటో అందజేసి శాలువాతో ఎంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వెలుగు చిన్నారులు వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హవాలా వ్యాపారం... మూడు పువ్వులు ఆరు కాయలు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటలో మూడు పువ్వులు ఆరు కాయలుగా హవాలా వ్యాపారం కొనసాగుతోంది. మన్నూరుకు చెందిన అధికార పార్టీ నేత వ్యక్తి ఈ వ్యాపారం విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రానికి టాక్స్ రూపంలో వచ్చే డబ్బుకు గండికొడుతూ బ్లాక్ మనీ హుండీ రూపంలో గండికొడుతున్నారు. కోట్లాది రూపాలు చేతులు మారుస్తూ దర్జాగా అనుచరులను వెంటపెట్టుకుని రాజంపేట నియోజకవర్గం ఆరు మండలాలలో బ్లాక్ మనీ డబ్బులను చాలా మందికి చేర వేస్తున్నాడని పలువురి ద్వారా తెలియ వచ్చింది.దీనిపై పోలీసు అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తే మరింత సమాచారం లభించడంతో పాటు హవాలను అరికట్టి ప్రభుత్వనికి ట్యాక్స్ అందజేసే వారౌతారు.

# స్వర్గీయ డాక్టర్ వైయస్సార్ ఆశయసాధనకు పునరంకితమవుదాం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు దివంగత వై.ఎస్.ఆర్ అని పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని మదనపల్లి రూరల్ మండలం,తట్టివారిపల్లెలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సి బి.నరేష్‌కుమార్ రెడ్డి,పార్టీ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, మునిసిపల్ ఛైర్పర్సన్ మనుజా రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు హాజ రయ్యారు.ఈ సందర్బంగా వైఎస్సాఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మరుపురాని, మరువలేని నేత దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొన్న మహానేత రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. నియోజక వర్గంలో వైకాపా కార్యకర్తలకు ఏలాంటి కష్టం వచ్చిన తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయి శేఖర్ రెడ్డి,పాల్ చంద్రశేఖర్, ఈశ్వర్‌నాయక్, సిద్దల దీపా వేమారెడ్డి, ముబీనా సలీమ్, కొత్తపల్లి మహేష్, శ్రీకాంత్‌రెడ్డి, అనంత మునిశేఖర్, వెలుగుచంద్ర, రామకృష్ణ రెడ్డి, రామిశెట్టి శివయ్య, రఫీ, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జనసేన నాయకులు, టీడీపీ నాయకులు పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి పెద్దఎత్తున భారీ కేక్ కట్ చేసినారు, అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైపోర్స్ మహేష్ అద్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం సిద్ధారెడ్డి గారి పల్లిలో జనసేన జండా ఆవిష్కరించారు, తర్వాత రక్తా ధానకార్యక్రమాలు నిర్వహించారు, ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, సురేష్, రఘు, టీడీపీ నాయకులు సిద్దమ్మ, శివకుమార్, వీరాంజనేయులు, వికలగుల అధ్యక్షుడు రామాంజినేయులు, మహిళా సమైక్య అధ్యక్షురాలు రామలక్ష్మి, గులాం, జగదీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కురబలకోట మేజర్‌న్యూస్ : అంగళ్ళు మూడురోడ్ల కూడలి,విశ్వంకాలేజీ దగ్గర ఈరోజు జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను తోట అశోక్, అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులూ కార్యకర్తలు సంబరా లు జరుపుకున్నారు.అంగళ్లులో రక్తదాన శిభిరాన్ని ఆయన అభిమానులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులూ కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలుగు దేశం పార్టీ అన్నమయ్య జిల్లా బీసీసెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో మార్పుతీసుకు రావడంలో ముఖ్య పాత్రవహించారని, ప్రజల అభివృద్ధికి అహర్నిశలూ కష్టపడుతూ అరాచక ప్రభుత్వాన్ని సాగనంప డంలో కృషిచేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అభిమానులకు, యువతకు సూచించారు. కార్యక్రమంలో అన్న మయ్య జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఆయూబ్ భాష, తెట్టు గ్రామం ఉపసర్పంచ్ భాస్కర, అశోక్, అనిల్‌గౌడ్, గళ్ళ అంజి,మనోజ్ రాయల్,జె అంజి,మహేష్, ఇమ్రాన్, మనోజ్, పూలలోకేష్, ఎన్.రెడ్డిశేకర్ (గపూర్), పవన్, రామచంద్ర, ఎం.ఆనంద్, విశ్వనాథ,రాజోళ్ల వెంకటేష్, సూరి, నరసింహులు, పృధ్వి, తరుణ్, రాజశేఖర, మౌళి, అనీఫ్, ఆలంవల్లి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



నందలూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నందలూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆదే శాల మేరకు నందలూరు మండలంలో మాజీ మండల పార్టీ కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చరస్థాయిగా నిలిచి ఉన్నారని, ముఖ్యమంత్రి పరిపాలనలో ఏదైనా మాట్లాడాలంటే వైయస్ఆర్ కంటే ముందు, వైఎస్ఆర్ గారి తర్వాత అనే విధంగా మాట్లాడుకోవచ్చు అని ఆయన చెప్పడం జరిగినది. కార్యక్రమంలో నల్ల తిమ్మాయపల్లి సర్పంచ్ గీతాలు నరసింహారెడ్డి, నందలూరు ఉప సర్పంచ్ ఇబ్బు,మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్‌యాదవ్, గుండు మల్లి కార్జునెడ్డి, నడివీధి సుధాకర్, గంప సుధాకర్, బీసీ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు భాస్కర్ యాదవ్, ఆకేపాటి రమేష్ రెడ్డి, బుజ్జి రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## 4న రాజీవ్ రైతు బజార్ పునఃప్రారంభం

### జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి టి.త్యాగరాజు వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఈనెల 4వ తేదీ బుధవారం మదనపల్లె రాజీవ్ రైతు బజారును పునఃప్రారంభించనున్నట్లు జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి త్యాగరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు,ఫార్మర్స్ ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్.పి.ఓలు), వ్యాపారస్తులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి రాజీవ్ రైతు బజారును పూర్తి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశాల మేరకు రైతులు, ఫార్మర్స్ ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్.పి.ఓలు),ఉద్యాన పంటలు, ఆకుకూరలు పండించే రైతులు,పూల వ్యాపారస్తులు, పండ్ల వ్యాపారస్తులు,పచ్చి చేపలు,ఎండు చేపలు, రొయ్యలు వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేస్తామ న్నారు. సమావేశానికి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, మదనపల్లి మున్సిపల్ కమిషనర్, రైతు సాధికార సంస్థ జిల్లా మేనేజర్ హాజరవుతారని రైతులు, ఎఫ్‌పిఓ సభ్యులు, వ్యాపారులు పాల్గొనాలని కోరారు.

## ఆర్ఎంపీ డాక్టర్‌ను పరామర్శించిన మంత్రి మండిపల్లి



రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డులో నివాసముంటూ చిన్నమండెం మండలంలో ఆర్ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ రామరాజు అనారోగ్య కారణంగా బెడ్ రెస్ట్ తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ఉదయం ఆర్ఎంపీ డాక్టర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. రాయచోటి పట్టణంలోని గాలివీడు రింగ్ రోడ్డు సమీపంలో శ్రీవెన్ నెస్ట్ విల్లాస్‌లో నివాసముటున్న రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి ప్రమాదానికి గురై చేయి ఫ్యాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న మండిపల్లి ఆయన నివాసానికి వెళ్లి చంద్రశేఖర్‌రెడ్డిని పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని ఆయనకు తెలిపారు.

## వినాయక చవితికి అనుమతులు తప్పనిసరి

### పట్టణ సి.ఐ యల్లమరాజు



రాజంపేట, మేజర్ న్యూస్: వినాయక చవితి పండుగకు తప్పనిసరిగా ప్రజలు అనుమతులు తీసుకోవాలని పట్టణ సి.ఐ యల్లమరాజు సోమవారం పేర్కొన్నారు. రాజంపేట టౌన్‌లో నిర్వహించే వినాయక ఉత్సవ విగ్రహాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. విగ్రహాలను ఏర్పాటు చేసేవారికి సింగల్ విండో విధానం ద్వారా అను మతులు ఇస్తున్నట్లు వెల్లడించారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు.

# సమాజ శ్రేయస్సే పవన్ కళ్యాణ్ ధ్యేయం

## ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ సమాజంలోని మానవజాతికి ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని తలంపున్న ముఖ్యల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. సోమ వారం రైల్వేకోడూరు మండలంలోని రాజ్ కన్వెన్షన్ హాల్ నందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముక్కరూపానంద రెడ్డి, ముక్క వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్నత సేవలతో పనిచేయాలని తపనున్న ఏకైక నాయకులు పవన్‌కళ్యాణ్ అని ఆయన అన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తపిస్తున్న ముఖ్యల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకరని నిజాయితీ రాజకీయాలకు నిలువుటద్దం పవన్ కళ్యాణ్ అని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ తనకు రాజకీయ భవిష్యత్తును ఏర్పాటు చేసింది మొదటిగా ముక్కా రూపానంద రెడ్డి అని, అదే కోవలో రాజకీయాలతో రాష్ట్రాన్ని పరిచయం చేసిన ఏకైక నాయకులు జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అని అన్నారు. కార్యక్రమంలో జనసేనకు చెందిన తాతంశెట్టి నాగేంద్ర, పిసిఎన్ బ్రదర్స్, సంయుక్త, తాతం శెట్టి తుల సమ్మ, జోగి నేని మణి, టిడిపి నాయకులు గడికోట సుబ్బరాయుడు, తల్లెం వెంకట రమణారెడ్డి, ఎన్ఎస్ఆర్, తిరుపాలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ రాజు, వెంకటేశ్వరరాజు, నారాయణ రాజు పోడు టిడిపి సీనియర్ నాయకులు పందేటి వెంకట్రా మరాజు, మధుసూదన్ రాజు, తోపాటు ఓబులవారిపల్లె, చిట్వేలి పెనగలూరు తదితర మండలాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# మనసున్న నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి మనసున్న నేతని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు అన్నారు. రైల్వేకోడూరు పట్టణంలోని టోల్ గేట్ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర 15వ వర్ధంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలతో నివాళు లర్పించారు. అనం తరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఎంతో అమూల్య మైనదని ముఖ్యంగా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకొట రత్నమ్మ, మైనార్టీ నాయకులు ముజీబ్, కోడూరు మస్తాన్, షఫీ, వైయస్ అన్వర్ భాష, కొప్పల శంకరయ్య, మహేశ్వర్ రెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం,నందాబాల, సిహెచ్ రమేష్, కరిముల్లా, భూంపల్లి నాగరాజా, ఎంపీటీసీ ఆంజనేయులు, సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, కవితా చంగల్‌రెడ్డి, దార్లచంద్రశేఖర్, మల్లు కృష్ణారెడ్డి, రమణా రెడ్డి పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## - ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం జనసేన పార్టీ రాయలసీమ కో-ఆర్డినేటర్ దారం అనిత, సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ నందు జరిగాయి. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజ హాన్ బాషా హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహర్నిశలు ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని కితాబు నిచ్చారు. ఆయన చురుకుతనం, ఆలోచనపరమైన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహద పడతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం దారం అనిత మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సమర్థవంతమైన, మేధస్సు కలిగిన నాయకుడని తెలిపారు. రాష్ట్రంలో వైకాపా పాలనను అంతమొందిం చేందుకు టిడిపితో జతకట్టి,కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేసి రాష్ట్ర అభివృద్ధికి బాట లు వేశారని కొనియాడారు. అనంతరం ప్రజలకు అన్న వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరామ రామాంజనేయులు, నాదెళ్ల విద్యాసాగర్, సంగం శీనా,రైస్ మిల్ శశి, జంగాల వెంకటరమణ, అంజి,జనసేన బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర యాదవ్, దుర్గాప్రసాద్, ధరణి, అశోక్, అశ్వర్థ, శంకర, కోటకొండ చంద్రశేఖర్, శ్రీనాథ్ రాయల్, సిద్దు, మల్లికార్జున, తులసి శ్రీనివాసులు, కోటవారిపల్లి ఉదయభాస్కర్, మల్లిక, రూప, జనసైనికులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మానవ మృగం...

రాయచోటి/ లక్కిరెడ్డిపల్లె, మేజర్ న్యూస్ :

**అభం.. శుభం.. తెలియని చిన్నారి విద్యార్థినీలపై లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు ఎన్ని వచ్చినా కూడా ఫలితం లేదు. పాఠశాలలో విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకుంటూ విద్యార్థినీలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన వారే విద్యార్థినీల పట్ల మానవ మృగాలుగా ప్రవర్తిస్తే ఆ విద్యార్థినీలు ఎవ్వరికి చెప్పుకోవాలి.. ఏమని చెప్పుకోవాలి..**

జూలై 27వ తేదీన లక్కిరెడ్డిపల్లె మండలంలోని చౌటపల్లె పంచాయతీలోని రవీంద్రనగర్ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకున్న మరచిపోకముందే... లక్కిరెడ్డిపల్లె మండలం అంబేద్కర్ బాలయోగి గురుకుల పాఠశాలలో 5వతరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల ప్రిన్సిపాల్ భర్త బాలసుబ్బయ్య అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన చోటు చేసుకుంది. ఇన్ని జరుగుతున్నా మండల ఎంఈవోలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యార్థినిల పట్ల అసభ్య కరంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

లక్కిరెడ్డిపల్లె మండలం అంబేద్కర్ బాలయోగి గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ పట్ల ప్రిన్సిపాల్ భర్త బాలసుబ్బయ్య అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం ఉదయం గురుకుల పాఠశాల ఆవరణంలో విద్యార్థులు ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. విద్యార్థినిని లైంగిక వేధింపులకు గురిచేసిన ప్రిన్సిపాల్ భర్త బాలసుబ్బయ్యను కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. విషయం తెలుసుకున్న లకిరెడ్డిపల్లి ఎంఈఓ చక్ర నాయక్ గురుకుల పాఠశాల సందర్శించి ఏమి జరగనట్లు చిత్రీకరించే ప్రయత్నం చేయడం జరిగింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఆర్డిఓ రంగస్వాములు పాఠశాలను సందర్శించి జరిగిన సంఘటనపై ఆరా దీసి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు.

**జూలై నెల 27న ఇదే తరహా సంఘటన...**

లక్కిరెడ్డిపల్లె మండలంలోని చౌటపల్లె పంచాయతీలోని రవీంద్రనగర్ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వెంటేశ్వరులు అనే ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్య కరంగా ప్రవర్తించిన సంఘటన చోటు చేసుకుంది. పిల్లల శరీరం పై ఎక్కడ పడితే అక్కడ చేతులు వేసి ఇబ్బందులు పెడు తున్నాడని విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పుడంతో తల్లిదండ్రులు పాఠశాల




ముందు ఆందోళనకు దిగారు. దీంతో ఎంఈఓలు చక్ర నాయక్, వెంకట సుబ్బయ్య హుటాహుటిన రవీంద్రనగర్ ప్రాథమిక పాఠ శాలను చేరుకుకొని విచారణ చేపట్టారు. ఉపాధ్యాయుడు వెంక టేశ్వర్లు సెలవులో వెళ్లినట్లు తోటి ఉపాధ్యాయులు తెలిపారు. పాఠ శాలలోని విద్యార్థులను విచారించగా జరిగిన సంఘటనకు బాధ్యులైన ఉపాధ్యాయుడు వెంకటేశ్వరులను చట్టపరమైన చర్యలు తీసు కున్నట్లు ఎంఈఓలు తెలిపారు.

**విద్యార్థినికి మంత్రి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం**

లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధిం పులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమ వారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించరాని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినులపై లైంగిక వేధిం పులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణామాలు ఎదుర్కో వాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపు లకు గురైన విద్యార్థినికి మంత్రి తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉం టుందన్నారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. లైంగిక వేధింపు లకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్తకు కఠిన శిక్ష విధించాలని పోలీసులను ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

## బాధితులను చిరునవ్వుతో పలకరించి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి
## తెల్లారక ముందే మంత్రి ఇంటిముంగిట క్యూ కట్టిన ప్రజలు
## జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారులు





రాయచోటి, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణం లోని తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిర్వహిం చిన ప్రజా దర్బార్ బాధితులకు భరోసానిస్తోంది. మంత్రి ప్రజల అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు. ప్రజా దర్బార్‌కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ ఏమాత్రం విసిగించుకోకుండా వారిని చిరునవ్వుతో పలక రిస్తూ ముందుకు వెళుతున్నారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, అనంత పురం, జిల్లాల నుంచి కూడా ప్రజా దర్బార్‌కు పలు సమస్యలపై ప్రజలు పోటెత్తారు.

**చిన్నమండెంలో ప్రజా దర్బార్**

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లె గ్రామంలోని తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూ ఆక్రమణలు ఎక్కువగా జరిగాయని దీంతో జిల్లాలోని ప్రజలు భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు సమర్పించడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్ కార్య క్రమా నికి వచ్చిన భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించడం జరిగిం దన్నారు. రాబోయే రోజులలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడ దనే ఉద్దేశంతో తరచూ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్య క్రమానికి తెల్లారకముందే మంత్రి ఇంటి ముంగుట ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి "క్యూ" కట్టారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజలను మంత్రి చిరునవ్వుతో పలకరించి వారి నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో వచ్చిన అర్జీలన్ని తక్షణమే పరిష్కరించాలని అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## స్వచ్ఛందంగా రక్తదానం -పేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

## జనసేన కోఆర్డినేటర్ డాక్టర్ నల్లంశెట్టి నాగార్జున

జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జమ్మలమడుగులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ డాక్టర్ నల్లంశెట్టి నాగార్జున పేర్కొన్నారు. ఈరోజు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నుంచి జనసైనికులు మరియు అభిమానులు ప్రజలతో కలిసి ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయ సమీపంలో ఉన్న బీసీ బాలికల హాస్టల్ నందు పలు మౌలిక సదుపాయాలు కల్పించారు. అక్కడి నుంచి స్థానిక ప్రభుత్వాసుపత్రి వరకు ర్యాలీగా వచ్చి ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఈ ర్యాలీ ప్రొద్దుటూరు రోడ్లోని డిఎస్పీ కార్యాలయ ఆవరణ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చేరుకున్నారు. అక్కడ ఉపముఖ్య మంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు భారీ కేకును కట్ చేసి అభిమానులకు ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛందంగా వందలాదిమంది ప్రజలు, అభిమానులు రక్తదానం చేశారు. రక్తదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ



చిన్న పుల్లయ్య, ధర్మల్ సుబ్బు, ముద్దనూరు కిరణ్ రాయుడు, కొండాపురం నరసింహ, కాటమరాయుడు, సుధాకర్, జనసైనికులు, అభిమానులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జమ్మలమడుగు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నల్లంశెట్టి నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ సీఎం జగన్‌కి జాతీయ నేత్రదాన పక్షోత్సవాలకు ఆహ్వానం

పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని ఎంపీడీఓ సభా భవనం లో 39 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా రామతులసమ్మ నర్సింగ్ హోమ్ డాక్టర్ రవీంద్ర రెడ్డి సహకారంతో బుధవారం నిర్వహిస్తున్న నేత్రదాత కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు పంపిణీ కార్యక్రమంనకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలను కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి జగన్ కి నేత్రదానం, ఉచిత కోచింగ్, రక్తదానం,మహిళలకు, యువత కు స్వయం ఉపాధి శిక్షణ, కోవిడ్ సేవలను వివరించడం తో రాజు ను వైయస్ జగన్ ప్రత్యేకంగా అభినందిస్తూ, మనిషి మరణం తరువాత కూడా మళ్ళీ జీవించేలా చేసే నేత్రదాన కార్యక్రమం అంధత్వం తో బాధపడుతూ ఈ లోకాన్ని చూడలేక పోతున్న అంధుల కు చూపు ఇచ్చే



పుణ్యకార్యం లో ప్రతిఒక్కరు భాగస్వాములు అవ్వాలని, అపోహలు వీడి నేత్రదానం చేసేందుకు ప్రతి కుటుంబం అంగీకారం తెలిపేలా ప్రజల్లో మరింత చైతన్యం తీసుకోని రావలసిన బాధ్యత మనందరిది అన్నారు.

# కడపలో కమిషనర్ వైఓ నందన్ మార్కింగ్ విజిట్





కడపకార్పొరేషన్, మేజర్‌న్యూస్: కడప నగరంలో సోమవారం కమిషనర్ వై.ఓ. నందన్ మార్నింగ్ విజిట్‌లో భాగంగా ప్రకాష్ నగర్,గురుకుల విద్యాపీఠ్, ఎస్‌బిఐ కాలనీ స్టోమ్ వాటర్ వర్క్స్, స్టామ్ వాటర్ డ్రైన్స్ పనులను ఇంజనీరింగ్, ప్లానింగ్ మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు. ప్రకాష్ నగర్ నందు వర్షపు నీరు నిలిచి ఉన్న ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్ గారు, నిల్వ నీటిని వెంటనే తొలగించేందుకు గల్ పర్మిషన్ ద్వారా చర్యలు చేపట్టాలని శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. నీరు నిలువకుండా డ్రైన్‌లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. గురుకుల విద్యాపీఠ్ వద్ద స్టోమ్ వాటర్ వర్క్స్ పనులను పరిశీలించి, ట్రాన్స్ఫార్మర్ వద్ద డ్రైన్ పనులను ప్రారంభించాలని సూచించారు. డ్రైన్ లోపలి భాగంలో ఉన్న కన్స్ట్రక్షన్ మెటీరియల్ ను పూర్తిగా తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు పలు సూచనలను ఇచ్చారు. డ్రైన్‌లో నీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముత్తరాసుపల్లె ప్రాంతంలో నూతన రోడ్డు ఏర్పాటుకు ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డ్రైన్ మరియు రోడ్డు మధ్య ఉన్న గ్యాప్‌ను పూరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన పనులను ప్రారంభించి, పూర్తిగా రోడ్డు ఏర్పాటును సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఎస్‌బిఐ కాలనీలో డ్రైన్ ఏర్పాటుపనులను పరిశీలించిన కమిషనర్ గారు, డిస్పోజల్ పాయింట్ మెయిన్ రోడ్ వద్ద కలిపి, అక్కడి నుండి కెనాల్‌కు 4 ఫీటు డ్రైన్ ఏర్పాటుకు సంబంధించిన సర్వే రిపోర్టును వెంటనే సమర్పించాలనీ సర్వేయర్ వారికి సూచించారు. వేకెంట్ ల్యాండ్‌లో పిచ్చి మొక్కలు పెరిగి, నీరు నిలిచి ఉండడం వల్ల దోమలు ఉత్పత్తి అవుతుండటంతో, ఆరోగ్య సమస్యలు రాకుండా ఆ ప్రాంత యజమానులకు పబ్లిక్ హెల్త్ ఆక్ట్ ప్రకారం నోటీసులు ఇచ్చి, వారి ప్రాంతాన్ని శుభ్రపరుచుకోవాలని పబ్లిక్ శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వై ఓ నందన్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, అసిస్టెంట్ ఇంజనీర్ స్వరూప, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# మరపురాని మహానేత వైఎస్ఆర్

## నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరియు రిక్రియేషన్ క్లబ్ సెంటర్లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూల మాలవేసి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు మరపురాని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ,, సంక్షేమ ప్రదాత మరియు ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాన్నదే వైయస్సార్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి భాష, రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి గారు, టేకురుపేట సర్పంచ్ రమణారెడ్డి, ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రవికుమార్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, రాజీవ్ భాష, ఎంపీటీసీలు మహబూబ్ పీరా, గురప్ప, వెంకటేశ్వర్లు,చంద్రాయుడు పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, బ్రహ్మయ్య, వార్డు నెంబర్లు మనీ, హుస్సేన్ పీర, గురయ్యా, సురేష్, నాయబ్, సుబ్బారావు, యువజన నాయకులు చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేముల లో ఈ క్రాప్ పంట నమోదును పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల రెవెన్యూ గ్రామ పరిధిలో ఈ-క్రాప్ పంట నమోదును సోమవారం ఉదయం వేముల మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు .ఏ.ఓ చెన్నారెడ్డి మాట్లాడుతూ వేముల మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 12438 ఎకరాలల్లో ఈ పంట నమోదు పూర్తయినట్లు తెలిపారు. ఇప్పటికీ దాదాపు 95% ఈ పంట నమోదు పూర్తి అయింది అని,వేముల పెండ్లూరు గ్రామాల లో ఈ పంట నమోదు జరుగుతుంది అని,మిగతా గ్రామాలలో దాదాపు ఈ క్రాప్ పంట నమోదు పూర్తి అయింది అన్నారు. ఇంక రైతులు ఎవరైనా ఉంటే 2024 ఖరీఫ్ లో రైతులు సాగుచేసిన ప్రతి పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని,ఈ నెల ఆఖరి లోపల పంట నమోదు చేసుకోవాలి అని,పంట నమోదు పూర్తి అయిన రైతులు ఈ కేవైసీ ని స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బంది వద్ద చేపించు కోవలని అన్నారు. రైతులు బయోమెట్రిక్ ద్వారా లేదా ఓటీపీ ద్వారా ఈ కే వై సీ చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. ఈ క్రాప్ ను ప్రభుత్వం సాంకేతికను వినియోగించి పక్కగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పంట నమోదులో రైతులు మాత్రమే పెట్టుబడి రాయితీ పంటల బీమా వర్తించే అవకాశం ఉందని,రైతులు తమ పంటను ఈ క్రాప్ నమోదు చేసుకున్న తర్వాత రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించే ఈ పంట జాబితాలో తమ పేరు పరిశీలించి ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల ఆర్.ఎస్.కె ఇంఛార్జి అసిస్టెంట్ ఎలీషా మరియు రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధి ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



వేముల,మేజర్‌న్యూస్: సంక్షేమ అభివృద్ధి ప్రదాత, జన హృదయ విజేత, రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరిగిపోని సంతకం అయినటువంటి వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివారెడ్డి సత్యప్రభవతమ్మ దంపతులు, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ, మాజీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు మరక శివకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో వేముల మండల పరిధిలోని స్థానిక వేముల కడప – పులివెందుల ప్రధాన రహదారి ప్రక్కన గోపాల్ షాప్ వద్దు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు వైయస్సార్ చేసిన మంచిని గుర్తుకు చేసుకుంటూ ఘన నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి మండుటెండలో 1,475 కి.మీ పాదయాత్ర చేసి ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న వ్యక్తి వైయస్సార్ అని,ఆయన ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నది కేవలం ఐదేళ్ల మూడు నెలలేనని కానీ "మంచి చేయాలనే మనసుంటే ప్రజలకు ఎంత మేలు చేయొచ్చు" అని ఆ కొద్దికాలంలో నిరూపించిన వ్యక్తి వైఎస్సార్ అన్నారు.2004 మే 14 నుంచి 2007 జూన్ 26 వరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.168.52 కోట్లు వైయస్సార్ విడుదల చేశారు.అనంతరం ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెతట్టి,అందుకు అనుసంధానంగా 108, 104 వాహనాలను ప్రారంభించారు. అంతేకాకుండా ఫీజు రీయంబర్స్మెంట్ పథకంతో లక్షలాది పేద విద్యార్థులకు మేలు జరిగిందని,బాసర,విడువులపాయ,నూజివీడు వద్ద ట్రిపుల్ ఐటీలను నెలకొల్పారని,జలయజ్ఞం ద్వారా ఒకేసారి 86 ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని,ఐదేళ్లలో 23.49 లక్షల ఎకరాలకు నీరు అందించేలా 41 ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపాడన్నారు.అయితే ఆయన మరణాంతరం అటువంటి పరిపాలన అందించినటువంటి నాయకుడు కేవలం వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని,పేద,బడుగు,బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని విద్య,వైద్య,వ్యవసాయానికి నికి పెద్దపీట వేసి తండ్రి ఆశయాలకు కృషి చేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు పెర్ల రమాదేవి,వేముల సర్పంచ్ సాకే రామంజ నమ్మ,దుగ్గన్నగరిపల్లి సర్పంచ్ మూలీ చెన్నారెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీ రామిరెడ్డి,పెండ్లూర్ సర్పంచ్ నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,రామ సుబ్బారెడ్డి, బస్ సుబ్బారెడ్డి, మధు సుదన్ రెడ్డి, శ్రీనివాసులు, బొజ్జ శివ శంకర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా,గోపాల్,నాయకులు కార్యకర్తలు సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# చెన్నూరులో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



చెన్నూరు మేజర్‌న్యూస్: చెన్నూరులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.జనసేన పార్టీ కమలాపురం నియోజకవర్గ బాధ్యులు ఆదేశాలతో చెన్నూరు మండల జనసేన అధ్యక్షులు అద్దంకి విశ్వనాథ్ రాయల్, ఉపాధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో తొలుత పెన్నా నది ఒడ్డున ఉన్న శివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాయంత్రం టిడిపి,బీజేపీ భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకుడు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని. ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఇలాగే ఎల్లప్పుడూ పేద ప్రజలకు సేవ చేస్తూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గాడి భాస్కర్,టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసింది వైయస్సారే

## ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఉమ్మడి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి పాలకులు రాష్ట్రంలో లేరని ఏపీసిసి చీఫ్ షర్మిలారెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఆమె తల్లి విజయమ్మతో కలిసి వైఎస్ఆర్ సమాధి వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నది కేవలం 5 ఏళ్లు మాత్రమే అన్నారు. ఆ 5 ఏళ్లలో రాష్ట్ర అభివృద్ధి మరిచిపోలేనిది అన్నారు. వైఎస్సార్ మరణం తర్వాత 700 మంది చనిపోయారని, వాళ్లందరికి కాంగ్రెస్ పార్టీ నివాళులు అర్పిస్తుందని చెప్పారు. వైఎస్సార్ ఆశయాలు ఒక్కటి అమలు కావడం లేదన్నారు. వైఎస్సార్ లాంటి పాలకులు మళ్లీ లేరని, అలాంటి పాలన మళ్లీ రాదని, వైఎస్సార్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా జరిగిందన్నారు. రాష్ట్రం విడిపోయి 10 ఏళ్లు అయ్యిందని కాని 10 ఏళ్లుగా అభివృద్ధి చేయకుండా విస్మరించారన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. ప్రత్యేక హోదా రాలేదని, కడప స్టీల్ ప్లాంట్ వైఎస్సార్ కల అన్నారు. వైఎస్సార్ మరణం తర్వాత జలయజ్ఞం అటకెక్కిందని తెలిపారు. అభివృద్ధిని చంద్రబాబు, జగన్ నీరు గార్చారని చెప్పారు. జగన్ కడప బిడ్డ అయ్యి ఉండి ఇక్కడ అభివృద్ధి లేదని విమర్శించారు. మహా నాయకుడి ఆశయాలు ఒక్కటి అమలు కాలేదన్నారు. బీజేపీని వైఎస్సార్ వ్యతిరేకించారని... జగన్ మాత్రం బీజేపీతో దోస్తీ కట్టారని చెప్పారు. రాష్ట్రంలో వరదలపై షర్మిలా మాట్లాడుతూ.. ఈ వరదలు ఒక అసాధారణ పరిణామం అని అన్నారు. ఇది ఘోర విపత్తు, ?ఈ విపత్తును ముందు అంచనా వేయలేకపోయారని విమర్శించారు. ప్రజలను అప్రమత్తం చేయలేకపోయారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత టెక్నాలజీ ఉండి కూడా ఎలా అంచనా వేయలేకపోయారని విమర్శించారు. దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, నేతలు ధ్రువ కుమార్ రెడ్డి, అఫ్జల్‌ఖాన్, విజయ జ్యోతి, బ్రహ్మానంద రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముద్దనూరులో ఉప ముఖ్యమంత్రి పవన్ జన్మదిన వేడుకలు



ముద్దనూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ముద్దనూరులో జరిగాయి. పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద జనసేన పార్టీ జమ్మలమడుగు కోఆర్డినేటర్లు నాగార్జున, జగదీష్ తదితరులు కేక్‌ను కట్ చేసి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నట్లు ముద్దనూరు జనసేన పార్టీ నాయకుడు కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనట్లు వివరించారు.

# శాంతియుత వాతావరణంలో పండగ జరుపుకోవాలి: సీఐ రోషన్



కమలాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఈనెల ఏడో తేదీ జరగనున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ రోషన్ తెలిపారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో వినాయక ఉత్సవాలపై కమిటీ సభ్యులతో ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతం గానీ గ్రామీణ ప్రాంతాల్లో గాని వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు ఎలాంటి వ్యక్తి గత ఘర్షణలకు పోకుండా పండగ నిర్వహించుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం పండగను ఘనంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని అనుమతుల కోసం ఎక్కడ తిరగకుండా వాట్సాప్ నెంబర్ ద్వారా మెసేజ్ పెడితే అందులోనే పండగ సంబంధించిన కమిటీ వివరాలను తదితర పార్టీ నమోదు చేస్తే ఎస్. హెచ్. ఓ. ద్వారా అనుమతి పత్రం వస్తుందని ఆయన తెలిపారు పండుగకు సంభందించి ప్రతిష్ట, జాగారము, ఊరేగింపు, నిమజ్జనం, మొదలగు విషయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఎలాంటి సంఘటన జరిగిన కమిటీ పెద్దలపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# మరపురాని మహానేత డాక్టర్ వైఎస్ఆర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: పేదలందరూ సుభిక్షంగా ఉండాలని, అందుకు అనుగుణంగా ప్రతి సంక్షేమ పథకం అందేలా కృషి చేసిన, మరపురాని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, వేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీలు పేర్కొన్నారు. దివంగత నేత వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి, వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు, రాయచోటి-పులివెందుల బైపాస్ రోడ్డు, ఆయా ప్రాంతాల్లోని వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే జోహార్ వైఎస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ షబ్బీర్ వలి, మైనార్టీ కన్వీనర్ మునీర్, నాయకులు రామగంగిరెడ్డి, ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, రామశేఖర్ రెడ్డి, కురాకుల వెంకటేష్, నిసార్ బాషా, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, హబిబుల్లా, బాబా షరీఫ్, పఠాన్ రహంతుల్లా, రాజ్ కుమార్, చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ మునేష్, వార్డు సభ్యుడు అంజీ, గణేష్, సునీల్, బండల షకూర్, కార్యకర్తలు రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### – హాజరైన టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలం లోని అంగళ్లు మూడు రోడ్ల కూడలి,విశ్వం కాలేజీ వద్ద సోమవారం జనసేన పార్టీ అధ్యక్షులు, ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నాయకుల, కార్యకర్తలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా రక్త దాన శిబిరాన్ని జనసేన అభిమానులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ప్రజలకు పెట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పవన్ కళ్యాణ్ ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో మార్పు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారని,రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.అరాచక వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపడంలో ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు,పార్టీల శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఆయూబ్ బాషా, తెట్టు గ్రామం ఉపసర్పంచ్ బొగ్గు భాస్కర, తోట అశోక్,అనిల్ గౌడ్,గళ్ళ అంజి,మనోజ్ రాయల్, జె.అంజి, మహేష్, ఇమ్రాన్, పూల మనోజ్, పూల లోకేష్, ఎన్.రెడ్డి శేఖర్, పవన్, రామచంద్ర, ఎం.ఆనంద్, విశ్వనాథ,రాజోళ్ల వెంకటేష్, సూరి, నరసింహులు, పృధ్వి, తరుణ్, రాజశేఖర, మౌళి,అనీఫ్, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్సార్

### – కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఉద్ఘాటన



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ పాలన ఏపీలో స్వర్ణ యుగమని మదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బీ.కే.పల్లి వైఎస్ఆర్ కాలనీలో వైఎస్ఆర్ 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,పేదలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి, దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధేయతగా రాజశేఖర్ రెడ్డి సేవలం దించారని గుర్తు చేశారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిని ప్రజలు నేటికి దైవంగా భావిస్తున్నారని కొని యాడారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడానికి రాజన్న బాటలో తామంతా నడుస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముబారక్ఖాన్, ఖాదర్ బాషా, శరత్కుమార్ రెడ్డీ, మహబూబ్ పీర్,మహమ్మద్ రఫీ, నాగరాజ, పాలేటి, మహమ్మద్, అన్వర్, బక్షు సయ్యద్, సోను, అమీర్ జాన్, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## నూతన టెక్నాలజీలు,పరిశోధనలపై విద్యార్థులు దృష్టి సారించాలి

### – మిట్స్ కళాశాలలో ప్రత్యేక ఉపన్యాసం



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఇంటర్నేషనల్ రిలేషన్స్ విభాగము వారు విద్యార్థులకు జపానులోని ఐజు విశ్వవిద్యా లయంలో అసోసియేట్ ప్రొఫెసర్ చే అతిథి స్కూల్ అఫ్ కంప్యూటర్స్ విద్యార్థులకు ప్రపంచంలో నూతన టెక్నాలజీపై ఉపన్యా సాన్ని అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జపాన్లోని ఐజు విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ఇంటెలిజెంట్ ట్రాన్స్పోర్టేషన్ లీడర్ ప్రొఫెసర్ ఉదయ్ కిరణ్ రాగ్గే పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే వారి స్కిల్స్ ను పెంపొందించు కోవాలని,పెద్ద కంపెనీలలో ఉద్యోగాలు పొందాలంటే లేటెస్ట్ టెక్నాలజీపై అవగహన పెంచుకోవాలన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్, డేటా మైనింగ్,డేటా స్ట్రక్చర్స్ ప్యాటర్న్ మైనింగ్ వంటి రంగాల్లో ఇంటెన్సివ్,హ్యాండ్–ఆన్ ట్రైనింగును విద్యార్థులకు అందిచారు.ట్రాఫిక్ రద్దీ,వాతావరణం సేల్స్ డేటా వంటి వివిధ సందర్భాల్లో అంశాలపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు.దాదాపు 80 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.ఆధునిక రంగంలో నూతన పరిశోధనలు విద్యార్థులు చేయాలనీ,మల్టీ డిసిప్లినరీ పరిశోధనలు విద్యార్థుల ఎదుగుదలకు చాలా అవసరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీలో జరుగుతున్న దినదినాభివృద్ధి గురుంచి ఎప్పటికపుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. కార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఇంటర్నేషన్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ యూ విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## కబ్జాలు,దౌర్జన్యాలు చేయాల్సిన అవసరం తనకు లేదు

### – అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

### – రామిరెడ్డిగారిపల్లె టి.హర్షవర్ధన్ రెడ్డి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, కబ్జాలు, దౌర్జన్యాలు చేయాల్సిన అవసరం తనకు లేదని మదనపల్లె మండలం, రామిరెడ్డిగారిపల్లెకు చెందిన టి.నరసింహా రెడ్డి కుమారుడు టి.హర్షవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన టి.శ్రీరామ్ రెడ్డి కుమారుడు టి.రజనీకాంత్ రెడ్డి అనే వ్యక్తిపై తాను దాడి చేసినట్లు తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.363 సర్వే నెంబర్ భూమిలో 4.5 కుంటల భూమిని తాము రజనీకాంత్ రెడ్డికి విక్రయించామని, అయితే ఆయన రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కాలయాపన చేస్తూ మాపైనే ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఇతరులు భూములను ఆక్రమించే సంస్కృతి ఆయనదేనని,ఈ విషయం గ్రామమంతా తెలుసునన్నారు. తాము వ్యవసాయం చేసుకుంటూ పరువుతో జీవిస్తున్నామని, తనపై రౌడీ అని ముద్రవేసి తన ఫోటో పత్రికల్లో వేయించడం బాధాకర మన్నారు.ఈ విషయమై తాము తాలూకా పోలీసులను ఆశ్రయించామని, వారు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.అనంతరం అదే గ్రామానికి చెందిన బిజెపి నాయ కులు రమణారెడ్డి మాట్లాడుతూ టి.రజనీకాంత్ రెడ్డి అనే వ్యక్తి మోసగాడు అని,ప్రజలను ఇబ్బంది పెట్టడమే అతని నైజమని విమర్శించారు.హర్షవర్ధన్ రెడ్డిపై ఆయన చేసిన ఆరోపణ లలో ఆధారాలు ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు.ఈ విషయంలో రజనీకాంత్ రెడ్డి క్షమాపణ చెప్పకపోతే న్యాయపరంగా ముందుకు సాగుతామని అన్నారు.మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో జెసిబీ వేణు,పి.వెంకట్రమణా రెడ్డి,టి.హనుమంత్ రెడ్డి,టి.గోవర్ధన్ రెడ్డి,టి.విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు



నందలూరు ,మేజర్ న్యూస్బీ అన్నమయ్య జిల్లా నందలూరు మండలం ఆరవపల్లె బంగ్లా సర్కిల్ నందు జనసేన ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ వాసు జనసేన నాయకులు పిలుపుమేరకు ముఖ్యఅతిధిదులుగా తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసులు రాజు చెట్లను నాటారు. నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి గ్రామపంచాయతీలో అరవపల్లి ఆర్ అండ్ బి బంగ్లా వద్ద డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా ఎన్డీయే నాయకులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసులు రాజు హాజరయ్యారు. ఎన్డీయే నాయకుల సమక్షాన కేక్ కట్ చేసి డివైడర్ మీద చెట్లు నాటారు. ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 21కి 21 సీట్లు గెలుపొందిన ఘనత ఒక జనసేన పార్టీకే దక్కిందని తెలిపారు. అవినీతిని అంతం చేసేందుకు పవన్కళ్యాణ్ చాలా కృషి చేస్తున్నారని. భారతీయ జనతా పార్టీ అలైన్స్ వ్యవహారంలో ముఖ్య పాత్ర పోషించి స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ పవన్ కళ్యాణ్ ని పలు సభల్లో పొగిన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ నందలూరు పంచాయతీ సర్పంచ్ రాము, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు, టీచర్స్ సంఘం అధ్యక్షుడు ఆదిశేషారెడ్డి, ఎంపీటీసీ పెంచలయ్య,పఠాన్ మెహర్ ఖాన్, షేక్ మౌలా, తుంటి రమణయ్య, గుగ్గిల సుబ్బరాయుడు అరుణ్ పాండే పాలగిరి,దావన్,సాయి, కులాయప్ప,నాని ప్రశాంత్, జంగిటి రత్నం, ప్రకాష్, షకీర్, సతీష్, శివరామ్, ఫణీంద్ర, జయ నరసింహులు, ఇరువురి మురళి, మట్టి బాబు, గంగనపల్లి శ్రీనివాసులు, ఎల్లంరాజు పల్లి శ్రీనివాసులు రెడ్డి, మండెం నాగరాజు, ఎన్డీయే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదల గుండెచప్పుడు వైఎస్సార్

### – మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా



మదనపల్లె,మేజర్ న్యూస్ : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మరుపురాని,మరువలేని మహానేత అని మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా అన్నారు. సోమవారం తట్టివారిపల్లి కూడలి వద్ద వైఎస్ఆర్ గ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ అహర్నిశలు నిరుపేదల శ్రేయస్సు కోసం పరితపించిన ఏకైక నాయకుడు వైఎస్సార్ అని,పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. తండ్రి అడుగు జాడల్లోనే జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పుల్లంపేట,మేజర్ న్యూస్ రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ లోని రెడ్డిపల్లి అరుంధతి వాడకు చెందిన రెడ్డి పాక రామయ్య గుండే పోటుతో మరణించగా,రొంపిచెర్ల మురళీ ఆయన మృతదేహానికి నివాళులు అర్పించి మృతుని కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతుని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## చిట్వేలిలో ఘనంగా పవర్ స్టార్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం. జనసేన అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం చిట్వేల్ మండలంలో పుట్టినరోజు వేడుకలు సంబరాలు అంబరాన్ని ఉంటాయి. మండల జనసేన నాయకుడు మాదాసు నరసింహ ఆధ్వర్యంలో మండల జనసైనికులతో కలిసి ఉదయం స్థానిక శివాలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోడూరులో నిర్వహించే వేడుకలకు భారీ వాహనాలతో తరలి వెళ్లారు. సాయంత్రం నియోజకవర్గ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చిట్వేలులో జరిగిన జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికులతో కలిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. భారీకే కట్ చేసి తమ అధినేత పవన్ కళ్యాణ్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు. శాఖల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం ఆలోచిస్తూనే ఉంటారన్నారు. కార్యక్రమంలో మాదాసు నరసింహ అవినాష్, మాదాసు శివ, సుధీర్ రెడ్డి, మన్మధ, సుభాష్ చంద్రబోస్, వేణుగోపాల్ రెడ్డి, పెంచలయ్య, రియాజ్,జన సైనికులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లిని కలిసిన వీరబల్లి తెదేపా నాయకులు



వీరబల్లి, మేజర్ న్యూస్ వీరబల్లి మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆ మండల టీడీపీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిశారు. సోమవారం వారు రాయచోటి పట్టణంలోని యస్ ఎన్ కలనీలో వున్న మంత్రి క్యాంప్ కార్యాలయం నందు మంత్రిని కలిసి శాలువా, గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారిని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఈ క్రమంలో పలు అంశాల పట్ల వారు మంత్రితో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రామ రాజు, మండల బీసి సీనియర్ నాయకులు జయరాం యాదవ్, సీనియర్ నాయకులు అమరేశ్వర రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు రెడ్డి, రాజా రాజు, నాగరాజ నాయుడు, వెంకట్రామ రాజు, శివ కుమార్ నాయుడు, ప్రసాద్ రాజు, చిన్న మల్లయ్య, భాస్కర్ రాజు ,వీరామృత నాయుడు లతో పాటు నంద కుమార్ నాయుడు, చలపతి, సిద్ది రాజు, గంగయ్య, దస్తగిరి, సలీం, నాగప్ప నాయుడు, సందీప్ కుమార్ రెడ్డి, మహేష్, ఆంజనేయులు, జయచంద్ర, వీరనాగయ్య, వెంకటేష్, చంద్రశేఖర్, ప్రభాకర్ రాజు, రవి రాజు, వినయ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరులో ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు



రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ రాజంపేట మండలం ఊటుకూరులో ఘనంగా జరిగిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఊటుకూరు గ్రామంలో పెడకాల సుధాకర్ ఆధ్వర్యంలో సంబారు రాజశేఖర్ సహకారంతో ఎంతో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలిశెట్టి నారాయణ, మలిశెట్టి శివ నారాయణ, ఆకుల చంద్ర, ఉప్పు శంకరయ్య, ముత్యాల వెంకటసుబ్బయ్య, మలిశెట్టి పాండు, మల్లీ శెట్టి సాయి, మరియు గ్రామ ప్రజలు పవన్ కళ్యాణ్ గారి అభిమానులు యువత పెద్ద ఎత్తున. పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పుట్టినరోజు సందర్భంగా రక్తదానం



పుల్లంపేట, మేజర్ న్యూస్ జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా పుల్లంపేట బైపాస్ నందుగల జనసేన పార్టీ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. పుల్లంపేట మండల జనసేన పార్టీ సీనియర్ నాయ కులు వర్ధన గారి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు అతికారి కృష్ణ , దాసరధి అవసాని మహేష్ , పసుపులేటి సుబ్బయ్య, మేడ రమణ, కుప్పాల మల్లి, కొండేటి చెంగయ్య ,తెలుగుదేశం పార్టీ నాయకులు కాపర్ల చంద్రశేఖర్, శివాజీ, కుమార్, శివయ్య దొంతు, మరియు బిజెపిపార్టీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, కంబాల శ్రీనివాసులు, మనోజ్ కార్యకర్తలు అభిమానులు, వీర మహిళలు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు.

## క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో చెంగారి



రాజంపేట,మేజర్ న్యూస్ జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ 53వ జన్మదిన సందర్భంగా రాయలసీమ ఎన్నికల కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో క్లీన్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా రాజంపేటలోని బోయపాలం వీధి రహదారి లోని చెత్తను చీపుర్లతో తొలగించి పరిశుభ్రంగా ఉంచడం జరిగింది. బైపాస్ లో జనసేన పార్టీ సిద్ధాంతం పర్యావరణం పరిరక్షణ కొరకు గత పది సంవత్సరాల నుండి మొక్కలు నాటడం జరుగుతుంది అని దక్షిణాది అయోధ్య ఒంటిమిట్ట కొందండ రామాలయం దెగ్గర పవన్ పేరుతో అన్నదానం చేయడం జరిగింది చెంగారి శివ ప్రసాద్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, సాయి, కృష్ణ,కేవీ రమణ పలుకూరి రవి శంకర్ ,నాయని నవీన్ కార్మీకులు రాఘవేంద్ర, లోకేష్, రమేష్, విటాష్ పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు



పులివెందుల, మేజర్న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వై స్ జగన్మోహన్రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డిలి ఆర్సిడిఎస్ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందులలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి ఆంధ్ర ప్రదేశ్లో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ గురించి రెడ్లకు చేస్తున్న సేవ కార్యక్రమాల గురించి మరియు రెడ్ల సమస్యల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా భారత దేశ ప్రకృతమ స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాల వాడ నరసింహారెడ్డిగారి విగ్రహా న్ని ఏర్పాటు చేస్తామని కూడా చెప్పడం జరిగింది. ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహ నమూనాను కూడా మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఇవ్వడం జరిగింది, అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి పెద్దారెడ్డిని అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి మేనమామైనా మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డిని మరియు రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ని కలసి రెడ్డి రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ చేస్తున్న సేవలను గురించి వివరించాడు.

# అభివృద్ధికి దిక్సూచి వైఎస్ రాజశేఖరరెడ్డి




తొండూరు మేజర్న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు పులివెందుల పట్టణంలోని భాకరపురం వద్ద వైఎస్ వెంకట రెడ్డి ఆఫీస్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించార్ను ఈ సందర్భంగా వైఎస్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా జమ్మలమడుగులో 1949 జూలై 8న వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్య విద్యను అభ్యసించార్ను పులివెందులలో ఆసుపత్రిని ఏర్పాటు చేసి రూపాయికే వైద్యం చేసి రూపాయి డాక్టర్ గా ప్రజల మన్ననలు పొందార్ను డాక్టర్ గా ప్రజల నాడి తెలిసిన వైఎస్ రాజశేఖరరెడ్డ్ను 1978లో రాజకీయ అరంగేట్రం చేసినప్పటి నుంచి 2009 సెప్టెంబర్ 02న హెలికాప్టర్ ప్రమాదంలో హఠాన్మరణం చెందే వరకు తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారన్నార్ను సిఎంగా వైఎస్ రాజశేఖరరెడ్డి పాటించింది ఐదేళ్ల మూడు నెలలే ఆ కోద్ది కాలంలోనే ప్రజలకు ఎంత మేలు చేయొచ్చో చేసి చూపించార్ను సంక్షేమం,అబివృద్ధి మానవీయతను జోడించిన మహనీయుడ్ను ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఐదేళ్ల మూడు నెలలే పని చేశార్ను మంచి చేయాలన్నా మనసుంట్ను ప్రజలకు ఎంత మేలు చేయొచ్చో ఆ కోద్ది కాలంలోనే చేసి చూపించారు సమగ్రాభివృద్ధి వైపు రాష్ట్రాన్ని ఎలా పరుగులెత్తించవచ్చో దేశానికి చాటి చెప్పార్ను అందుకే ఆ మహానేత భౌతికంగా దూరమై పదిహేను ఏళ్ళు దాటిపోయినా,ఇప్పటికి ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కోనియాడారు.

## నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే జహా

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నియోజకవర్గం అభివృద్ధికి మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా బాటలు వేస్తున్నారని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు.సోమవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణంలోని ఈశ్వరమ్మ కాలనీ సీసీ రోడ్డుకు భూమిపూజ మరియు ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి డీఈ శివప్రసాద్,మాజీ సర్పంచ్ ఆర్.కె.శ్రీనివాసులు,క్లస్టర్ ఇంచార్జ్ మాకినేని చంద్రశేఖర్,పూలకుంట్ల హరిబాబు,గుండా మనోహర్,యం.భారతి,బాలాజి,చంద్రశేఖర్ బాబు, రెడ్డిశేఖర్, వెంకటరమణప్ప, అంకిశెట్టిపల్లె రమణ,సద్దాం,సయ్యద్ సాబ్ టిడిపి నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాకినేని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు.ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.

# ఘనంగా ఉప ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు



సుండుపల్లి మేజర్ న్యూస్ ఉప ముఖ్యమంత్రి జనసేన నాయకుడు కొడెతల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. సుండుపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ కూలీల నందు అతికారి కృష్ణ ఆదేశాల మేరకు సుండుపల్లి జనసేన నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ వంటేరు రాజా ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 56వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత జరిగే మొట్టమొదట జన్మదిన వేడుకలని అన్నారు. అలాగే ఆంధ్ర రాష్ట్ర ప్రజలను, ఆంధ్ర రాష్ట్రాన్ని ధర్మోపితంగా అభివృద్ధి పథంలో నడిపించగల నాయకుడు అని అలాగే తను తీసుకున్న బాధ్యతలను నెరవేర్చగల నాయకుడని, అలాంటి నాయకుడు మన ఆంధ్ర రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టడం ఎంతో గర్వకారణం అని అలాగే ఆయనకు ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని అన్నారు.

**ఉపముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుండుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అలాగే మండల వ్యాప్తంగా రాయవరం నందు, సుండుపల్లి టిడిపి ఆఫీసు నందు, సుండుపల్లి కేంద్రం మూడు రోడ్ల కూడలి నందు మండల జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తునకేకులను కట్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రమౌళి, టిడిపిబిజెపి నాయకులు జగదీష్,మండల జనసేన నాయకులు మదన,నాగరాజా, జనసేన కార్యకర్తలు, టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు